ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది.05.02.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొదటిసారి ఓటు వేస్తున్న యువ ఓటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.
2. “జల్ లాయే ధన్-ధాన్య” అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా వాటర్‌షెడ్ ప్రచార యాత్రను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు హైబ్రిడ్ విధానంలో ప్రారంభిస్తారు.
3. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే ద్రవ్య విధాన కమిటీ మూడు రోజుల సమావేశం ఈరోజు నుంచి ముంబైలో ప్రారంభం కానుంది.
4. యుద్ధంతో అతలాకుతలమైన గాజా స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు.

-------------------------------

## FUR. REV. DELHI-POLL

ఈ రోజు ఢిల్లీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, కేంద్రమంత్రులు డాక్టర్ ఎస్ జైశంకర్, హర్దీప్ సింగ్ పూరి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఢిల్లీ లెఫ్టినెంట్

గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి తదితరులు ఓటు వేసిన మొదటి వారిలో ఉన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేష్ కుమార్, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పీకే మిశ్రా, ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా, జంగ్‌పురా నియోజకవర్గం ఆప్ అభ్యర్థి మనీష్ సిసోడియా తదితరులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఉదయం 11 గంటల వరకు 19.95 శాతం ఓటింగ్ జరిగిందని సంబంధిత వర్గాలు తెలియజేశాయి. 70 స్థానాలు గల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య జరుగుతోంది. ఈ ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. దేశ రాజధానిలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 13 వేల ఏడు వందల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందులో 70 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళలు నిర్వహిస్తుండగా, మరో 70 పోలింగ్ కేంద్రాలను దివ్యాంగులు నిర్వహిస్తున్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం లక్షా ఎనభై వేల మందికి పైగా పోలింగ్ సిబ్బందిని వినియోగించింది.

**NSD**

-------------------------

## PM-DELHI ELECTION

ఈ రోజు ఢిల్లీలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో

పూర్తి ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో ఓటర్లను కోరారు. తొలిసారిగా ఓటు వేస్తున్న యువ ఓటర్లందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

**NSD**

-----------------------------------

**CEC RAJEEV KUMAR**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు, భద్రతా బలగాలు, తదితరుల కృషిని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రశంసించారు. ఢిల్లీలోని న్యూ మోతీ బాగ్ ప్రాంతంలో ఈ రోజు ఓటు వేసిన అనంతరం రాజీవ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... రిటర్నింగ్ అధికారులు, డీసీపీలందరూ కష్టపడి పని చేయడం వల్లే ఢిల్లీలో గత నెలలో 12 వేల నుంచి 13 వేలకు పైగా ర్యాలీలు శాంతియుతంగా జరిగాయన్నారు.

-------------**బైట్**---------------

**NSD**

--------------------------

**PM- MAHAKUMBH**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభ్ సంగమంలో ఈ రోజు పవిత్ర స్నానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ప్రధాన మంత్రి తన పర్యటన సందర్భంగా గంగా, యమునా, సరస్వతీ నదుల త్రివేణి సంగమం వద్ద పూజలు చేశారు. ప్రధానమంత్రి మహాకుంభ మేళాలో సాధువులను కలిసే అవకాశం ఉంది.

**NSD**

-----------------------------------

## VICE PRESIDENT - DELHI POLLS

ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటిదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ అవెన్యూ పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన అనంతరం మీడియాతో ధన్కడ్ మాట్లాడుతూ.. ఓటు అనేది అన్ని హక్కులకు మౌలిక ఆధారమని, ఇంతకంటే పెద్ద హక్కు మరొకటి లేదని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్యం అని కొనియాడారు.

**NSD**

--------------------

## REV SHIVRAJ-WATERSHED YATRA

"జల్ లాయే ధన్-ధాన్య" అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా వాటర్‌షెడ్ ప్రచార యాత్రను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ రోజు హైబ్రిడ్ విదానంలో ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా నిన్న న్యూఢిల్లీలో శివరాజ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ... నీటి సంరక్షణ అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ప్రచారాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. 26 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 6 వేల 673 గ్రామపంచాయతీలో నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రచారం ద్వారా నీటి సంరక్షణ, భూసార క్షీణతపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, ఈ ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

**NSD**

----------------------------

**RBI-MONETARY POLICY**

రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) మూడు రోజుల సమావేశం ఈరోజు నుంచి ముంబైలో ప్రారంభం కానుంది. శుక్రవారం వరకు ఈ సమావేశం కొనసాగనుంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వడ్డీ రేట్లపై ఎంపీసీ నిర్ణయాలను శుక్రవారం ఉదయం ప్రకటిస్తారు. కాగా నూతనంగా నియమితులైన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరగనున్న తొలి సమావేశం ఇది. కాగా 2023 ఫిబ్రవరి నుండి బ్యాంక్ రెపో రేటును 6.5 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నారు. వినియోగ-ఆధారిత డిమాండ్‌ను పెంచే లక్ష్యంతో యూనియన్ బడ్జెట్‌లో ఇటీవల పలు కార్యక్రమాలను ప్రకటించిన నేపథ్యంలో, RBI కీలక వడ్డీ రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**NSD**

----------------------------

**PUNJAB-IMMIGRANTS-LANDING**

100 మందికి పైగా భారతీయ అక్రమ వలసదారులు అమెరికా నుండి బహిష్కరించారు. వారంత ఈ మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని శ్రీ గురు రాందాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారని సమాచారం. ఈ సందర్భంగా విమానాశ్రయంలో పాలనపరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారిక వర్గాలు మా జలంధర్ ప్రతినిధికి తెలియజేశారు.

**NSD**

--------------------

## MINES- INDIA-SAUDI MEETING

నిన్న న్యూఢిల్లీలో సౌదీ అరేబియా పరిశ్రమలు, ఖనిజ వనరుల శాఖ మంత్రి బందర్ ఇబ్రహీం అల్ఖోరాయెఫ్‌తో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కీలకమైన ఖనిజాల రంగంలో సహకారాన్ని బలోపేతం చేసుకోవడం, ఇరుదేశాల మధ్య పెట్టుబడి, సాంకేతిక సహకారం కోసం కొత్త మార్గాలను అన్వేషించం లక్ష్యంగా పెట్టుకున్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు పటిష్టమైన ఖనిజాల supply chain ఏర్పాటు చేయాలని ఇద్దరు నేతలు అంగీకరించినట్లు, ఖనిజాల వెలికితీత కోసం అధునాతన మైనింగ్ సాంకేతికతల ఉపయోగం వంటి అంశాలపై కూడా ఇరువురు నాయకులు చర్చించినట్లు మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

--------------------

## REV US PREZ TRUMP-NETANYAHU

యుద్ధంతో అతలాకుతలమైన గాజా స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని యోచిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈరోజు వైట్‌హౌస్ ను సందర్శించిన ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ.. యుద్ధ క్షేత్రంలోకి ప్రయోగించబడి పేలని ప్రమాదకరమైన బాంబులు, ఇతర ఆయుధాలను ధ్వంసం చేసే బాధ్యతను అమెరికా తీసుకుంటుందని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు అపరిమిత సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం, గృహాలను

నిర్మించడం వంటి కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని ట్రంప్ పేర్కొన్నారు.

**NSD**

------------------------

## SAHITYA AKADEMI AWARD-DOGRI

దివంగత రచయిత చమన్ అరోరా డోగ్రీ బాషలో రాసిన 'ఇక్ హోర్ అశ్వత్థామ' అనే పుస్తకం 2024సాహిత్య అకాడమీ అవార్డు కి ఎంపికైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముగ్గురు సభ్యుల జ్యూరీ సిఫార్సు మేరకు ఈ పుస్తకం అవార్డుకు ఏకగ్రీవంగా ఎంపికైందని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దివంగత చమన్ అరోరా రచించిన "ఇక్ హోర్ అశ్వత్థామ" పుస్తకాన్ని 2024 సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపిక చేసినట్లు సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా వచ్చేనెల మార్చి 8వ తేదీన న్యూఢిల్లీలో జరిగే ఒక ప్రత్యేక కార్యక్రమంలో విజేత కుటుంబ సభ్యులకు లేదా నామినీకి ఈ పురస్కారం కింద ఒక ప్రశంసా పత్రం, లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేస్తారు.

**NSD**

-------------------

## VETERAN-PASSED AWAY

ప్రముఖ ఆకాశవాణి తమిళ్ న్యూస్ రీడర్ ఆర్.ఎస్. వెంకట్రామన్ నిన్న రాత్రి చెన్నైలో కన్నుమూశారు. 1947 ఆగస్టు 15వ తేదీన మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వార్తను ఆ రోజు తెల్లవారుజామున ఢిల్లీ నుండి తమిళంలో చదివి వినిపించిన మొట్ట మొదటి స్వరం వెంకట్రామన్ ది. కాగా ఈ వార్త మొదటిసారిగా

రేడియో సిలోన్ లో ఉదయం 5.45 గంటలకు తమిళంలో ప్రసారం ప్రసారమైంది. వెంకట్రామన్ ఆకాశవాణిలో 64 సంవత్సరాలు రెగ్యులర్ న్యూస్ రీడర్ గా, అనంతరం తాత్కాలికంగా పనిచేశారు. ఆయన స్క్రిప్ట్ రైటర్ గా రేడియోలో చేరి, తరువాత న్యూఢిల్లీలోని తమిళ న్యూస్ విభాగంలో న్యూస్ రీడర్ గా సేవలు అందించారు.

**NSD**

-------------------------

## J&K-BUDGET

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ రోజు నుంచి ఎమ్మెల్యేలు, జిల్లా అభివృద్ధి మండలి చైర్ పర్సన్లతో ప్రీ బడ్జెట్ సంప్రదింపులు జరుపుతారు. ఆర్థిక శాఖ మంత్రిగా కూడా బాధ్యత నిర్వర్తిస్తున్న అబ్దుల్లా వచ్చే నెల 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శాసన సభ సమావేశాల్లో బడ్జెట్ ను సమర్పించనున్నారు.

**NSD**

----------------------

**SWATI** **MP-II** **05.02.2025**

## REV US PREZ TRUMP-NETANYAHU

President Donald Trump has said the United States plans to take over the war-torn Gaza Strip and develop it economically. At a joint press conference with visiting Israeli Prime Minister Benjamin Netanyahu at the White House today, Mr Trump said that US will be responsible for dismantling all of dangerous unexploded bombs and other weapons on the site. President Trump also claimed of creating an economic development that would supply unlimited number of jobs and housing for the people in this area. He said, if it will be necessary, they will develop the region, create thousands of jobs, and it will be something that the entire **West Asia** can be very proud of.

**[BYTE- https://x.com/POTUS/status/1886942370958119161]**

President Trump's statement comes following his remakrs yesterday calling for the permanent resettlement of Palestinians from Gaza to neighboring countries, terming the enclave a "demolition site."

Israeli Prime Minister Benjamin Netanyahu is the first world leader to visit during the second term of President Trump.

**CHIRAG/NET/0752 HRS**

**SINGHAL EP-I 04.02.2025**

**MINES- INDIA-SAUDI MEETING**

Minister of Coal and Mines G Kishan Reddy today held a high-level meeting with Minister of Industry and Mineral Resources of Saudi Arabia Bandar Ibrahim Alkhorayef in New Delhi. In a statement, the Ministry said that the meeting aimed at strengthening cooperation in the critical minerals sector and exploring new avenues for investment and technological collaboration.

It said that both leaders emphasized the need to establish reliable and secure mineral supply chains to reduce dependency on imports. The Ministry said that discussions also explored cooperation in adopting advanced mining technologies and innovation for sustainable mineral exploration and extraction.

**SAKLEN/2011**

**SWATI MP-I 05.02.2025**

**SAHITYA AKADEMI AWARD-DOGRI**

The government announced that late Chaman Arora has been posthumously honored with the Sahitya Akademi Award 2024 in Dogri language category for his book 'Ik Hor Ashwthama'.The Ministry of Culture, in a statement, said the book was selected on the basis of unanimous recommendation made by the jury comprising three members in accordance with the rules and procedures laid down for the purpose. President of the Sahitya Akademi, Madhav Kaushik, has approved the decision.The award includes a casket with an engraved copper plaque and a cash prize of one lakh rupees, to be presented to family member or nominee of the awardee during a special event on 8th of March in New Delhi.

**CB/SJA/PTI/0349 HRS**

**SWATI::ANJALI MP-I 05.02.2025**

**VETERAN-PASSED AWAY**

Veteran News Reader of Akashvani, Venkatraman passed away in Chennai last night. The 102 year old was the first voice in Tamil to convey the momentous news of India attaining Independence from Delhi in the early hours of 15th of August 1947. The news was first broadcast in Tamil for Radio Ceylon at 5.45 am. Venkatraman was with Akashvani for 64 years working as both regular and as a casual artiste. He was a script writer when he entered Radio but later joined the News Section in Tamil in New Delhi. <><><>

**JOY/CHENNAI/MAIL/0750 HRS**

**SWATI MP-I 05.02.2025**

**PM-DELHI ELECTION**

Prime Minister Narendra Modi has urged voters to participate in large numbers in the Delhi Assembly Elections today. In a social media post, Mr Modi asked the voters to take part in this festival of democracy with full enthusiasm and cast their valuable vote. He extended his special wishes to all the young voters who are voting for the first time.

**<><>ADARSH/0725**

**SWATI::ANJALI MP-I 05.02.2025**

**RBI-MONETARY POLICY**

The three-day meeting of the Monetary Policy Committee (MPC) of the Reserve Bank of India is scheduled to begin today in Mumbai. The meeting will continue till Friday. RBI Governor Sanjay Malhotra will announce the decisions of the MPC on interest rates on Friday morning. This will be the first meeting presided over by the newly appointed RBI Governor. Currently, the Bank has kept the repo rate unchanged at 6.5 per cent since February 2023. In the wake of the recent announcement of

several initiatives in the Union Budget aimed at boosting consumption-led demand, experts predict that the RBI is likely to reduce the key interest rate by 25 basis points. <><><>

**JEEVAN BHAWASAR/MUMBAI/MAIL/0645**

**PARAS DP-I 05.02.2025**

**CEC RAJEEV KUMAR**

Chief Election Commissioner Rajiv Kumar today lauded the efforts of polling officials, security forces, and others involved in the smooth conduct of Delhi Assembly Polls. Talking to media after casting his vote in Delhi's New Moti Bagh area, CEC Kumar said that more than 12 thousand to 13 thousand rallies were done peacefully in Delhi in the past one month, due to all Returning Officers and DCPs working hard. Mr Kumar highlighted that the commission has given strict orders to ensure level-flaying field and fairness.

**[ SB - <https://x.com/ANI/status/1886989969492943007> ]**

**<><>ADARSH/1024**

**SWATI MP-I 05.02.2025**

**REV SHIVRAJ-WATERSHED YATRA**

Union Rural Development Minister Shivraj Singh Chouhan will launch Watershed Yatra, a nationwide initiative, in Hybrid mode today. The mass outreach campaign with the theme "Jal Laaye Dhan-Dhaanya" aims to boost public participation and create awareness about the Watershed Development activities. The outreach will consist of the movement of vans for around 60-90 days across 805 projects, covering 6 thousand 673 gram panchayats in 26 states and two Union Territories. The campaign, part of Pradhan Mantri Krishi Sinchayee Yojana 2.0, seeks to highlight sustainable natural resource management's role in enhancing agriculture, livelihoods, and environmental health.

Briefing the media in New Delhi yesterday, Mr Chouhan said, through the campaign, awareness will be raised among the masses about water conservation and soil degradation. He urged more and more people to join the campaign.

**[ SB - Shivraj Singh Chouhan / mail ]**

The Rural Development Ministry in a statement said, the Yatra will help achieve a community-driven approach and galvanise the implementation machinery at the field level. <><><>

**CB/ADARSH/0640**

**PARAS DP-I**

**05.02.2025**

**FUR. REV. DELHI-POLL**

President Droupadi Murmu, **Chief Justice of India Sanjiv Khanna,** Union Ministers Dr S Jaishankar, and Hardeep Singh Puri, Senior Congress leader Rahul Gandhi, Chief of the Army Staff General Upendra Dwivedi, Delhi Lieutenant Governor Vinai Kumar Saxena, and Delhi Chief Minister Atishi were among the first to cast their vote for the Delhi Assembly Polls. Chief Election Commissioner Rajiv Kumar, Election Commissioners Dr Sukhbir Singh Sandhu and Gyanesh Kumar, **Principal Secretary to the Prime Minister Dr P K Mishra,** Delhi Police Commissioner Sanjay Arora, Congress candidate from New Delhi constituency Sandeep Dikshit, Delhi BJP President Virendra Sachdeva, AAP candidate from Jangpura constituency Manish Sisodia, and others also exercised their franchise in the early hours at different polling booths in the national capital.

Voting is underway for all 70 assembly seats in Delhi amid tight security. The polling began at 7 this morning and will continue till 6 in the evening. A total of 699 candidates are in the fray. Elaborate arrangements have been made to ensure free, fair and peaceful polling in the National capital. Over 13 thousand seven hundred polling booths have been setup across the 70 assembly constituency. Out of these, 70 polling stations are being fully managed by women, while 70 others, are being managed by divyangjans. The Election Commission has deployed more than one lakh and eighty thousand polling personnel to ensure smooth conduct of election. Assured minimum facilities have been put in place at all polling centers for the voters to ensure smooth polling process. These include ramps, wheelchairs, medical teams and creche services.

Prominent leaders whose political fate will be decided today include - Aam Aadmi Party National convenor Arvind Kejriwal, Delhi Chief Minister Atishi, and Delhi Minister Gopal Rai, BJP's Vijender Gupta, Pravesh Verma, Ramesh Bidhuri, and Kailash Gahlot. Congress leaders Sandeep Dikshit, Haroon Yusuf and Alka Lamba are also in the political battlefield.

**<><>ADARSH/PALLAVI/1058**

**PARAS DP-I 05.02.2025**

**VOTER TURNOUT TILL 11 AM**

Nearly 19.95 percent voter turnout was recorded till 11 AM in Delhi Assembly polls. The poling for the 70 member assembly elections began at 7 AM today which will continue till 6 PM.

In Central Delhi district, 16.46 percent voter turnout has been recorded while in East Delhi the percentage is 20.03.

New Delhi district registered 16.80 percent, North Delhi 18.63 percent, North East Delhi 24.87 percent, North West 19.75 percent and the voting percentage was 23.30 in Shahdara area. In South Delhi district, 19.75 percent, in South East 19.66 percent, in South West 21.90 percent, and West Delhi recorded 17.67 percent voter turnout.

**<><><><>Reporting Team /1137 hrs**

**PARAS:: KAMINI DP-I 05.02.2025**

**PUNJAB-IMMIGRANTS-LANDING**

Over 100 illegal Indian immigrants from the United States of America have been deported. They are expected to land at the Shri Guru Ramdas Ji International Airport in Amritsar in a US aircraft, this afternoon. Official sources have confirmed to our Jalandhar Correspondent that all administrative arrangements have been made at the airport. **<><>**

**Rajesh Bali/Jalandhar/MAIL/1040 HRS**

**SWATI::ANJALI MP-I 05.02.2025**

**J&K-BUDGET**

Jammu and Kashmir Chief Minister Omar Abdullah will hold pre-budget consultations with MLAs and District Development Council (DDC) chairpersons from today. Mr Abdullah who also holds charge of the Finance Department, will be presenting his maiden budget in the Assembly session beginning 3rd of March. Akashvani Jammu Correspondent reports that the Chief Minister will interact with MLAs from four districts today and tomorrow. He will hold consultations with MLAs and DDC chairpersons of Anantnag, Budgam, Kathua, and Samba districts today and will hold similar meetings with legislators of Baramulla, Kulgam, Ramban, and Udhampur tomorrow. The meetings are aimed at making the budget more inclusive and participatory. The MLAs views will be taken to identify priority sector works to the tune of 40 crore rupees in their respective constituencies. The

list of these priority-sector works has been submitted by DCs to the Government. <><><>

**N. GULSHAN RAINA/ JAMMU/ MAIL/0809**

**PARAS:: KAMINI DP-I 05.02.2025**

**FUR. REV. PM- MAHAKUMBH**

Prime Minister Narendra Modi today took a holy dip at Triveni Sangam in Mahakumbh, Prayagraj. He took a boat ride with Uttar Pradesh Chief Minister Yogi Adityanath. During his visit, the Prime Minister also **performed Puja** at Triveni Sangam, the confluence of Ganga, Yamuna and Saraswati river. He is also likely to meet saints and sadhus at Mahakumbh.

In line with the government's commitment to promote and preserve India's spiritual and cultural heritage, the Prime Minister has consistently taken proactive steps to enhance infrastructure and facilities at pilgrimage sites. Earlier, during his visit to Prayagraj in December, last year, Prime Minister Modi had inaugurated 167 development projects worth five thousand 500 crore rupees, improving connectivity, amenities and services for the general public.

<><><>

**<><>DIPENDRA/AMAN/PRAYAGRAJ/1154 HRS**

**PARAS DP-I 05.02.2025**

**VICE PRESIDENT - DELHI POLLS**

Vice President Jagdeep Dhankhar today said that voting is the oxygen and base of democracy. Addressing the media after casting his vote for the Delhi Assembly Elections at the North Avenue polling booth in New Delhi, Mr Dhankar said that voting is fundamental to all the rights, and there is no bigger right than this. He highlighted that India is the oldest and the most vibrant democracy in the world where regime changes through voting only. The Vice-President also lauded the management made by the election commission. He urged all the voters to exercise their right.

**[ SB - <https://x.com/ANI/status/1887016801198072313> ]**

**<><>ADARSH/1150**